# ★పసిడి భావాలు★

పి. వి. రత్నం

"ఆ. మరే! నువ్వేదొంగవ్, నేను యివ్వను. పోనీలే, మా నాన్నే ఇస్తారు వాటి నాడు"

" .. "

"ఓసి ఓసి, ఆ సైకిల్ ఎక్కించకపోతే నాకు లేదా మంచి బలే సైకిల్ వుంది. రోజూ వెల్తున్నా గాబరికి బెల్ బలే మ్రోగుతుంది. అబ్బ నా సీటు బాగా లేదేం....

"ఇంపుకొక్క.... అవతల బచ్చుకొనుక్కుంటూ నీకు ఎందుకు పెట్టాలి.... నేనే తినేస్తా....

"పోనీవే, ఊరిస్తున్నావ్ లే, బావా ..అబ్బ వరదా ...మానాన్నతోచెప్తా అమ్మా .. అక్కయ్య ఇలా చూడు ... బావ బుగ్గ కొరికి వేస్తున్నాడే....

"..... ....."

ఆ. అలాగ: పెళ్ళిచేసుకోవి... మొన్నరాళ్ల వుంగరం పుచ్చుకున్నావులే .. అమ్మ చెప్పిందిలే పెళ్ళిపో నాకేం....

"..... ....."

"ఈ రబాయింపుం కేమిటిలే....నాకెందుకు పెళ్లి... నీకు ఈ బహుమతులు ఇస్తారనేగా పెళ్లి చేసుకోవడం ..అమ్మచెప్పకక్కలేదులే . పెళ్లెందుకు?

"... ...."

"ఛీ పెళ్లిచేసుకోకపోతేం: నేను మా నాన్న గార్ని అడిగితే యివ్వరా ఏమిటి:

"..... .."

"వరదాగా కారులు, సైకిళ్లు, బిళ్లలు,బిస్కట్లు బూట్లు- పుస్తకాలు, పెన్ను కొనుక్కుంటే బాగుంటుంది....పెళ్లెందుకు: అలాగే దొబ్బుపుగాని ...అక్కయ్యరాయలే . ఎందుకురావాలి నువ్వేవుందు తెలేది- గారెలు, దొరుకుతాయ్ బూరెలు యిష్టమా: ఉన్నందులు కావాలా:...."

" ...."

"మా యింటిదగ్గరే దొరుకుతాయ్ ఇన్ని పీ కెక్కదోయ్. మాకు పూలు మొక్కన్నాయ్. గులాబిపూలు, సంపెంగపూలు, అన్నీ వున్నాయ్ జామిపళ్లు ఒక్కటే యిస్తా... రెండు కావాలా: పనసతొనలు యివ్వను...

"..... ....."

"బావా.... ఇదిగో ఫలహారం....కళ్ళకద్దుకొని తిను. లేకపోతే పాపం....నేను పోతా అబ్బ: పెళ్ళికావాలి? చంపుకుతింటావ్ వచ్చినపుడల్లా"

"..... ....

నవ్వక్కరలేదు....వదులు అక్కయ్యనవ్వుతే ఏమిటే నీవుకూడా బావతోకలిసి .. వేళాకోళం అంతా.... ఇంతే ఎప్పుడూ"

"..... ....."

ఆ సినిమాకు తీసుకువెళ్లితే నీ మాటవింటా.. దగ్గరకురామబాబు. పలిపి వేస్తావ్—మాట్ వేసుకోనా? టోపీ పెట్టుకోనా: నా సైకిల్ ఎక్కుదామని చూస్తున్నావ్: నా హారం తొక్కుదామనుకుంటున్నావేం: ఆ అలాగే అవేమీ కుదరవు ఇప్పుడు.... ఎన్నాళ్లు?

మానేయ్ రాకపోతే బెదిరిస్తున్నావులే, తిర్గి మళ్ళ మాయింటికేవస్తావు, వచ్చి మకాం వేస్తావ్ ఎందుకొస్తావో నాకు తెలియదాఏమిటి: అమ్మ చెప్పిందిలే... బహుమతులకి వస్తున్నావ్, పట్టు కానిపోతావ్.... అల్లుఅల్లుఇంతే....